నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
08.

## జీఎస్ఎల్వీ-ఎఫ్ 14

ఇన్శాట్-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా ఇస్రో కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఇందుకు జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 వాహక నౌకను వినియోగించింది. 2275 కిలోల ఇన్శాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ఈ వాహక నౌక ప్రవేశపెట్టింది. వాతావరణం, భూమి, సముద్ర ఉపరితలాలను మరింత మెరుగ్గా పరిశీలించేందుకు ఉద్దేశించిన ప్రయోగం ఇది.

nipuna
Every Wednesday Free Supplement
28 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# దినోత్సవాలు

### గ్లోబల్ టూరిజం రెసిలెన్స్ డే




- ఏటా ఫిబ్రవరి 17న గ్లోబల్ టూరిజం రెసిలెన్స్ డేని నిర్వహిస్తారు. పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పర్యాటక రంగం 2023లో కొంత పుంజుకుందని స్పెయిన్లోని మాడ్రిడ్ కేంద్రంగా పనిచేసే ప్రపంచ పర్యాటక సంస్థ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

- ఏటా ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ రోజుగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'అంతరాలను పూడ్చడం, కూటములను నిర్మించడం'. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో సామాజిక న్యాయ రోజును జరుపుకొంటారు.

### అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




- ఏటా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'బహుళ భాషల విద్య-నేర్చుకోవడంలో తరాల మధ్య మాతృభాష ఒక మూల స్తంభం'.

### ఆసియా-పసిఫిక్ కమిషన్

- థాయిలాండ్లోని బ్యాంకాంక్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తుంది. 1947లో దీన్ని ఏర్పాటు చేశారు. తాజాగా ఒక నివేదిక ఇచ్చింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆసియా పసిఫిక్ ప్రాంత పురోగతిని ప్రస్తావించింది. ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ ప్రాంతంలో ఈ లక్ష్యాలను 2062 నాటికి గాని చేరుకోలేమని వ్యాఖ్యానించింది.




### గ్లోబల్ డిజిటల్ హెల్త్

- డిజిటల్ వైద్యానికి సంబంధించిన కొత్త కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రారంభించింది. దీనికి 'గ్లోబల్ ఇనిషియేటివ్ ఆన్ డిజిటల్ హెల్త్' అని పేరు పెట్టింది. భారత్ నేతృత్వంలో 2023లో నిర్వహించిన జీ-20 సమావేశాల్లో ఈ తరహా వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వివిధ దేశాల్లో వైద్య రంగంలో ఉన్న డిజిటల్ ఉత్పత్తులకు సంబంధించిన సమాచారాన్ని దీని ద్వారా ప్రపంచ ఆరోగ్య సంస్థ పంచుకుంటుంది.

# అంతర్జాతీయం

### నేపాల్-ఆర్బీఐ

- యూపీఐ చెల్లింపులకు భారత రిజర్వ్ బ్యాంక్, నేపాల్ రాష్ట్ర బ్యాంకులు ఒప్పందం కుదుర్చుకున్నాయి. జనవరి 26న యూపీఐ చెల్లింపులను ఫ్రాన్స్లో కూడా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సింగపూర్, శ్రీలంక, యూఏఈ తదితర దేశాలతో యూపీఐ చెల్లింపులకు సంబంధించి భారత్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

### ఐఎస్ఏలో మాల్టా

- అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)లో మాల్టా దేశం చేరనుంది. ఈ కూటమి భారత్లో హర్యానాలోని గురుగ్రామ్ కేంద్రంగా పనిచేస్తుంది. ఈ కూటమిలో చేరనున్న 119వ దేశం మాల్టా.



### అభివృద్ధి ప్రాజెక్టులు

- భారత్ 1 మిలియన్ డాలర్లను 'ఐబీఎస్ఏ' వ్యవస్థకు అందించింది. దీని పూర్తి రూపం- ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా.



2004లో ఏర్పాటు చేశారు. కార్యకలాపాలు మాత్రం 2006లో ప్రారంభించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వివిధ మౌలిక సదుపాయాలకు వెచ్చించేందుకు ఈ నగదును అందించింది. ముఖ్యంగా అంతగా అభివృద్ధి చెందని దేశాలకు ఈ సాయం అందనుంది. ఈ దేశాలనే గ్లోబల్ సౌత్ అని కూడా పిలుస్తారు.

### సైనిక చర్య చేపడతాం

- అంటార్కిటికా ఖండంలో సైనిక చర్యను చేపడుతామని ఇరాన్ ప్రకటించడం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఇరాన్ నావికా దళ కమాండర్ షహ్రాం ఇరాని ఈ ప్రకటన చేశారు. ఈ ఖండానికి సంబంధించి 1959లో ఒప్పందం కుదిరింది. శాస్త్ర పరిశోధనకు మినహా ఖండంలో ఇతర కార్యకలాపాలు చేపట్టరాదనేది ఆ ఒప్పంద సారాంశం. ఇందులో 56 దేశాలు సంతకం చేశాయి. భారత్ దీన్ని 1983లో ఆమోదించింది.

### స్వలింగ వివాహాలకు అనుమతి

- స్వలింగ వివాహాలకు అనుమతిస్తూ గ్రీక్ దేశం నిర్ణయం తీసుకుంది.

### క్వాడ్ తీర్మానం


- క్వాడ్లోని సభ్య దేశాల మధ్య మరింత సమన్వయం కోరుతూ అమెరికా చట్టసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇందుకు క్వాడ్ ఇంట్రా పార్లమెంటరీ వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేయాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. భారత్, అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ ఇందులో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి.



# తెలంగాణ

### సెమీకండక్టర్ల పరిశ్రమ

- శంషాబాద్లో సెమీకండక్టర్ల పరిశ్రమ రానుంది. దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఏఎస్ఐపీ టెక్నాలజీస్ సంస్థ దీన్ని నెలకొల్పనుంది. శంషాబాద్ సమీపంలోని ఎలక్ట్రానిక్ మ్యాను ఫ్యాక్చరింగ్ క్లస్టర్లో ఇది రానుంది. ఇందుకు రూ.890 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు.



### సౌర ఫలకాల్లో పెట్టుబడులు

- సౌర పీవీ మాడ్యూల్స్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లను రెన్యూసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణలో ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.6000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.




# జాతీయం

### హరిత హైడ్రోజన్ ప్లాంట్



- ప్రపంచంలో తొలిసారి ఒక విమానాశ్రయం పరిధిలో హరిత హైడ్రోజన్ ప్లాంట్ ను కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏర్పాటు చేశారు. ఇందుకు బీపీసీఎల్, కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 1000 కిలో వాట్ల హరిత హైడ్రోజన్ను సృష్టించడమే దీని ప్రధాన లక్ష్యం.

### పర్యావరణ ఆర్థిక సాయం

- గోవా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్ సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణకు ఒక నిధిని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించాయి. పర్యావరణ మార్పుతో వస్తున్న సవాళ్లను అధిగమించేందుకు ఈ నిధిలోని మొత్తాన్ని వ్యయం చేయనున్నారు.

### వాయుశక్తి

- భారత వైమానికా దళం ఫిబ్రవరి 17న వాయుశక్తి-2024ను రాజస్థాన్లోని జైసల్మేర్ సమీపంలో పోఖ్రాన్ శ్రేణిలో నిర్వహించింది. 120కి పైగా ఎయిర్క్రాఫ్ట్లు ఇందులో పాల్గొన్నాయి.

### శాంతి ప్రయాస్

- శాంతి ప్రయాస్ పేరుతో నేపాల్లో బహుళదేశాల విన్యాసం నిర్వహించారు. శాంతి పరిరక్షక దళం ఇందులో పాల్గొంది. ఫిబ్రవరి 20న ప్రారంభమైన దీనిలో 19 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఇది మార్చి 4న ముగుస్తుంది.

### ఎఫ్డీఐ

- అంతరిక్ష రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

### దివ్యాంగులకు శిక్షణ

- దివ్యాంగులకు మేలు చేసేందుకు రూ.100 కోట్లతో వృత్తి విద్య శిక్షణ కేంద్రాన్ని కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ఫిబ్రవరి 21న ప్రారంభించారు. ఇది ఒడిశాలోని కటక్లో ఉంది. 453 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉన్న ఈ శిక్షణ కేంద్రంలో మొబైల్ ఫోన్లను బాగు చేయడం, బ్యూటీషియన్ కోర్సులతో పాటు ఎల్ఈడీలను బాగు చేయడం తదితరాలను నేర్పిస్తారు.

### ఈ-జాగృతి

- కృత్రిమ మేధతో పనిచేసే ఈ-జాగృతి పోర్టల్ను వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. వినియోగదారుల వివాదాలను పరిష్కరించేందుకు ఉద్దేశించింది. దీంతో వివాదాలను వేగంగా పరిష్కరించవచ్చు.

### హెలికాప్టర్ ద్వారా వైద్యసేవలు

- హెలికాప్టర్ ద్వారా అత్యవసర వైద్య సేవలను అందించే వ్యవస్థను తొలిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అందుబాటులోకి తెచ్చారు. రిషికేశ్లోని ఎయిమ్స్లో ఈ సేవలు అందనున్నాయి.

### హర్ ఘర్ జల్

- ఈశాన్య రాష్ట్రాల్లో హర్ ఘర్ జల్ను సాధించిన తొలి రాష్ట్రంగా అరుణాచల్ ప్రదేశ్ నిలిచింది. 2024 నాటికి అన్ని గృహ సముదాయాలకు కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశించిందే ఈ పథకం. దేశవ్యాప్తంగా హర్ ఘర్ జల్ పథకం లక్ష్యాన్ని చేరుకున్న పదో రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్. ఈ పథకాన్ని 2019లో ప్రారంభించారు.

### పులుల సంరక్షణ

- అరుణాచల్ప్రదేశ్లో పులుల ప్రత్యేక రక్షణ దళాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థకు ఒప్పందం కుదిరింది. అరుణాచల్ప్రదేశ్ రాష్ట్రంలో మూడు టైగర్ రిజర్వ్లు ఉన్నాయి. అవి- నామ్దఫా, మలాగ్, పక్కే.

### హెన్లీ పాస్పోర్ట్ ఇండెక్స్

- 2024లో హెన్లీ పాస్పోర్ట్ ఇండెక్స్లో భారత్ 85వ స్థానంలో ఉంది. పాస్పోర్ట్ పొందే విధానం ఆధారంగా ఈ ర్యాంకులను కేటాయించారు. మొత్తం 194 దేశాలకు ఫ్రాన్స్ అగ్రస్థానంలో ఉంది.



### మిలన్

- 12వ మిలన్ నావికా దళ విన్యాసాలను విశాఖపట్నంలో ఫిబ్రవరి 24 నుంచి 27 వరకు నిర్వహించారు. సుమారు 50 దేశాలకు చెందిన నావికా దళాలు ఇందులో పాల్గొన్నాయి.

# వార్తల్లో వ్యక్తులు

### శశిథరూర్

- భారత ఎంపీ శశిథరూర్కు ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారాన్ని ప్రదానం చేసింది. అంతర్జాతీయ సంబంధాలను అర్థం చేసు కోవడంలో ఆయనకు ఉన్న నైపుణ్యాన్ని గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. శశిథరూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. 2006 ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఎన్నికల్లో కూడా శశిథరూర్ పోటీ చేశారు. 2023లో ఫ్రాన్స్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్షియా సత్తార్, టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ కూడా పురస్కారాలను పొందారు.

### నవాజ్ సలాం

- అంతర్జాతీయ న్యాయ స్థానానికి అధ్యక్షుడిగా లెబనాన్ దేశానికి చెందిన నవాజ్ సలాం ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఐక్యరాజ్య సమితికి ఉన్న నాలుగు అంగాల్లో అంతర్జాతీయ న్యాయ స్థానం కూడా ఒకటి. ఇది నెదర్లాండ్స్లోని ది హేగ్ కేంద్రంగా పనిచేస్తుంది. ఇప్పటి వరకు భారత్ నుంచి నలుగురు వ్యక్తులు అంతర్జాతీయ న్యాయ స్థానానికి ఎన్నికయ్యారు. వారు.. బీఎన్ రావు, నాగేంద్ర సింగ్, ఆర్ఎస్ పాఠక్, దల్వీర్ సింగ్ బండారి. అంతర్జాతీయ న్యాయ స్థానానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యింది నాగేంద్ర సింగ్.

### నారీమన్



- ప్రముఖ న్యాయకోవిదుడు ఫాలి ఎస్ నారీమన్ ఫిబ్రవరి 21న మరణించారు. 1961లో ఆయన న్యాయవాద వృత్తిని చేపట్టారు.

# క్రీడలు




### బ్యాడ్మింటన్

- బ్యాడ్మింటన్ ఆసియా మహిళల చాంపియన్షిప్-2024లో భారత జట్టు విజయం సాధించింది. తుదిపోరులో థాయిలాండ్ను ఓడించింది. ఈ పోటీలను మలేషియాలో నిర్వహించారు.

### ఖేలో ఇండియా

- ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలను అసోంలోని గువాహటిలో నిర్వహిస్తున్నారు. ఇవి ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యాయి. 4544 క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు.




వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

